# దేనికైనా రాసిపెట్టి ఉండాలి

-దూరి వెంకటరావు

ఆ రోజు ఆఫీసుకు సెలవు.

తొమ్మిదవుతున్నా ఇంకా పక్కమీంచి లేవలేదు రాజేష్.

కూరలు పట్టుకొద్దామని బ్యాగు పుచ్చుకుని బయలుదేరింది శ్రావణి.

అనూహ్యంగా కూరల బజార్లో తన క్లాస్‌మేట్‌ను చూసి విస్మయానికి గురైంది.

"హాయ్ శ్రావణి..." నవ్వుతూ పలకరించింది కావ్య.

"నువ్వేంటి ఇక్కడున్నావ్?" అడిగింది ఆశ్చర్యం నుంచి తేరుకుంటూ.

"ట్రాన్స్‌ఫర్ మీద మేం ఈ ఊరొచ్చి మూడు నెలలవుతోంది." ఆప్యాయంగా శ్రావణి చెయ్యి నొక్కుతూ అన్నది కావ్య.

తల్లి చీర చెంగు పట్టుకుని దోబూచులాడుతున్న బాబును, పాపను చూసి "వీళ్ళు నీ పిల్లలా?" అడిగింది శ్రావణి.

"ఔను. వీడు విజయ్- ఫిఫ్త్ క్లాస్. అది హారిక- థర్డ్ స్టాండర్డ్" పిల్లల్ని పరిచయం చేసింది.

"నమస్తే ఆంటీ" ఇద్దరూ ఒకేసారి అన్నారు.

ముద్దుగా బొద్దుగా వున్న ఆ పిల్లల్ని దగ్గరకు తీసుకుని వాళ్ళ బుగ్గల్ని చిదిమింది శ్రావణి.

తర్వాత ఇరువురూ మాట్లాడుకుంటూ కూరలు కొనుక్కుని బయటకొచ్చారు.

"ఈ దగ్గర్లోనే మా ఇల్లు" అంది కావ్య.

"అలాగా! అయితే పద మీ ఇల్లు వాకిలి చూడాలి"

"ష్యూర్" అంటూ శ్రావణిని తనింటికి లాక్కెళ్ళింది కావ్య.

ఇల్లు చిన్నదైనా ఉండవలసిన హంగులన్నీ ఉన్నాయి.

"శ్రావణిని హాల్లో కూర్చోబెట్టి కూలర్ ఆన్ చేసింది. మరుక్షణం కిచెన్‌లోకెళ్ళి కాఫీ పట్టుకొచ్చి.. "ఔనూ... మీ పిల్లల గురించి చెప్పనేలేదు" అన్నది.

"పిల్లలా?!.. లేరు" తడబడుతూ అంది శ్రావణి.

"నైంటీసెవెన్‌లో కదూ మీ మ్యారేజయింది. ఇంకా పిల్లలు కలగకపోవడమేంటి? డాక్టర్ని కన్సల్ట్ చేయలేక పోయారా?" విస్తుపోతూ అంది కావ్య.

ఆ మాటతో శ్రావణికి లీలగా గతం కళ్ళముందు మెదిలింది.

❖ ❖ ❖

ఎమ్.సి.ఎ. చేసిన శ్రావణికి సంబంధాలు చూడటం మొదలుపెట్టారు ఆమె తల్లిదండ్రులు.

ఉద్యోగంలో చేరేంత వరకు పెళ్లిచేసుకోనంది

## ఎండలు పంటలు

మధ్యాహ్నం మండుటెండలో తిరుగుతుంటే
నెత్తిమీద నిప్పుల తట్ట మోస్తున్నట్టుంది
సూర్యుడు
ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థిలా చెలరేగిపోతుంటే
అతని అనుచర గణంలా
సూర్యకిరణాలు విర్రవీగిపోతున్నాయి
ఎండలు-రోడ్లపై నదులై ప్రవహిస్తున్నాయి
బీదాబిక్కోల నగ్న పాదాల కబాబుల్ని
కాలుస్తున్న బొగ్గుల కుంపటిలా భూమి
ఎండల వాన కురిసి తడిపేస్తూ
గొడ్డుల వరద ఊరినంతా ముంచేసింది
జాలిలేని కనికరం చూపని ఎండ
ఇళ్ళ జైళ్ళ నుండి బైటికి వెళ్తే
కిరణాల బెత్తాలతో దండిస్తోంది
చలువ గదుల్లోకీ పేదల గుడిసెల్లోకీ
కన్నెత్తి చూడని సూర్యుడు
మధ్యతరగతి మనుషుల యిళ్ళల్లోకి
పాములా దూరి బుసలు కొడుతున్నాడు
వర్షాకాలంలోనే కాదు
ఎండా కాలంలో సైతం
కొంతమంది ఛత్రపతి శివాజీలే
తస్మాత్ జాగ్రత్త
సూర్యుడికి మండిందంటే
ఎండల నిప్పుల బండలతోనే కొడతాడు
అసలు, ఎండలంటే ఏవిటనుకున్నావ్?
అని సూర్యుడు పండించే పంటలు
నిటలాక్షుడి కంటి మంటలు.

-మాధవీ సనారా

## వెలుగు దివ్వె నేపాల్

మారణహోమాలు లేవు
మానవ రుధిర ప్రవాహాలు లేవు
భువినంతా నుసిచేసెడు మారణాయుధాలు లేవు
ఏవో పాతకాలపు కత్తులు, కఠార్లు
ఏ కొంచెమో మందుగుండు సామగ్రి తప్ప
ఇరుగు పొరుగు దేశాల సాయమూ లేదు
సహాయమూ లేదు
అంతర్జాతీయ పోలీసు ఆగ్రహ దృష్టి తప్ప
అయినా సిద్ధాంత, రాద్ధాంతాల
ఘర్షణలతో కాలం వృధా చేయక
ఏ ఇజమ్ముకైనా హ్యూమనిజమె ప్రాతిపదికని
సుఖశాంతుల వర్ధిల్లెడి సమసమాజ లక్ష్యంగా
మీ దేశ నైసర్గిక, ఆర్థిక
రాజకీయ, సామాజిక పరిస్థితులపై
సరియైన అవగాహనతో
మీ అవుసరాలకు తగు పథక రచనలతో
ప్రజలతో మమేకమై
ప్రజలను చైతన్యపరచి, ఉద్యమించి
పార్లమెంటరీ ప్రజాస్వామ్య పద్ధతిలోనే
చట్ట సభ ఎన్నికలలో గెలిచి
దేశ రాజకీయ నిరంకుశతను నిర్జించి
ఆసియాలో మరొక
సర్వ సత్తాక, స్వతంత్ర గణపరిషత్‌కు
పురుడు పోస్తున్న మావోయిస్టు
మహామహులారా! నాయకా ప్రచండా!
మీకివే నా అరుణాంజలులు
మాకు జనాభా జాస్తి, జాతులు జాస్తి
కులములు జాస్తి, మతాలు జాస్తి, నాయకులు జాస్తి,
ఐక్యత నాస్తి
మేధావులు ఎందరో? ఇగోలు తక్కువనా?
ఐడియాలజీలు అన్నీ ఒకటే అయినా
ఆచరణ అసాధ్యం
ఎవరికి వారే ఒక ఐడల్
మీ దివ్వె చిన్నదే అయినా
హిమాలయమంత వెలుగివ్వాలని
ఆ వెలుగులో మాకూ దారి దొరకాలని
ఆశిస్తూ మీకివే మనస్ఫూర్వక అభినందనలు

**-వి. యల్. ప్రసాదరావు**

శ్రావణి. అయినా వాళ్ళు ఊరుకోలేదు. ఒకటికి రెండుసార్లు కూతురుకి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. వింటేనా? చెట్టంత పిల్ల చెప్పినమాట వినకపోతే ఎవరేం చేయగలరు? తీరా జాబ్ అయ్యాక "పెళ్ళి కంటె నాకు నా కెరీర్ ముఖ్యం. ఉద్యోగంలో కాస్త స్థిరపడనివ్వండి" అంటూ పెళ్లిని మరికొంత కాలం వాయిదా వేసింది.

నాలుగేళ్ళ సర్వీసు అనంతరం తన కొలీగ్ రాజేష్‌ని పరిణయమాడింది. ఆలస్యంగానైనా పెళ్లి చేసుకున్నందుకు సన్నిహితులంతా సంబరపడ్డారు. మనవడో, మనవరాలో పుడితే ఎత్తుకుని ఆడిద్దామని ఆశపడ్డారు అమ్మా, నాన్న.

అయితే వాళ్ళ ఆశల్ని తలక్రిందులు చేస్తూ "ఇప్పుడప్పుడే మనకు పిల్లలొద్దండి" అంది భర్తతో శ్రావణి.

ఆ మాటకు ఉలిక్కిపడ్డాడు రాజేష్.

"మీకు తెలియందేముంది. మన జాబ్స్ టెన్షన్‌తో కూడుకున్నవి. పొద్దస్తమాను కంప్యూటరుకు అతుక్కుపోతున్నాం. ఈ మధ్యే మన కంపెనీ కొత్త ప్రాజెక్టు చేపట్టింది. ఇప్పుడు మరింత శ్రమిస్తే గాని మనకు ఫ్యూచరుండదు. ఈ పరిస్థితుల్లో నేను గర్భవతినైతే ఆఫీసుకు సెలవుపెట్టేయవలసి వస్తుంది. బిడ్డ పుడితే వాడిని చంకనేసుకుని పని చెయ్యాలి. అందుకే ఇప్పుడప్పుడే మనకు పిల్లలొద్దు" అంటూ సంతానాన్ని మరికొంత కాలం వాయిదా వేసింది.

ఆ తర్వాత బిడ్డలు కావాలనుకున్నా కలగక పోవడంతో కలత చెంది డాక్టర్లను ఆశ్రయించారు రాజేశ్ దంపతులు.

పరీక్షలు చేసి ఇరువురిలో ఏ లోపం లేదన్నారు వైద్యులు. మరి పిల్లలెందుకు కలగడంలేదో వాళ్ళకు అర్థం కావడంలేదు. ఏళ్ళు తరిగిపోతున్నా తను తల్లి కాకపోవడంతో ఏడుపొచ్చింది శ్రావణికి. జీవితానికి చదువు, ఉద్యోగమే కాదు పేగు బంధం కూడ అవసరమని ఆలస్యంగా తెలుసుకుంది. ఏ వయసులో జరగవలసిన ముచ్చట ఆ వయసులో జరగాలని ఊరికే అన్నారా పెద్దలు. జీవితంలో వాయిదా వెయ్యకూడనివి కూడ ఉంటాయని అనుభవపూర్వకంగా తెలుసుకుంది. అంతా అయిపోయాక ఇప్పుడేమనుకుని ఏం లాభం?

తన జవాబు కోసం ఎదురు చూస్తున్న కావ్యకి ఏం చెప్పాలో తెలీక "ప్చ్... దేనికైనా రాసిపెట్టి ఉండాలి" అన్నది వేదాంతిలా. ■